ప్రజాశక్తి
మంగళవారం 1 ఏప్రిల్ 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

ఈద్ ముబారక్

రంజాన్ సందర్భంగా దర్శిలోని ఈద్గా వద్ద సోమవారం వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి,టిడిపి దర్శి నియోజకవర్గ నాయకులు కడియాల లలితసాగర్ ఆలింగనం చేసుకున్నారు. నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్షాల్లో ఉన్న ప్రధాన నేతలు స్నేహపూర్వకంగా మాట్లాడుకోవడం ఆసక్తికరంగా మారింది.

- ప్రజాశక్తి, దర్శి

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

'నల్లబర్లీ' రైతులను ఆదుకోవాలి

4లో

సిఎం పర్యటనపై ఆశలెన్నో.?

- 'పేదల సేవలో పింఛన్ల పంపిణీ' కోసం
- కొత్త గొల్లపాలెంకు
- నేడు చంద్రబాబు రాక
- స్థానిక ప్రజాప్రతినిధులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాపట్ల జిల్లా ప్రజలు కొత్త ప్రభుత్వంపై చాలా ఆశలు పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో టిడిపి నేతలు ఇచ్చిన హామీలతో పాటు గత ప్రభుత్వంలో మంజూరై.. అసంపూర్తిగా ఉన్న పలు ప్రాజెక్టులు కూటమి ప్రభుత్వ హయాంలో అయినా పూర్తవుతాయన్న ఆశతో ఉన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు రెండో పర్యాయం రానున్నారు. బాపట్లలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా అభివృద్ధి కోసం ఎలాంటి నిధుల హామీ ఇవ్వలేదు. విద్యాశాఖకు సంబందించిన అంశాలకే పరిమితమయ్యారు. ఈ సారి అయినా జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఏమైనా హామీలు లభిస్తాయా.? అన్న ఆశతో ప్రజలతో పాటు, ప్రజాప్రతినిధులు కూడా ఉన్నారు.

ఈ నేపథ్యంలో పేదల సేవలో పింఛన్ల పంపిణీ కోసం మంగళవారం నాడు పర్చూరు నియోజకవర్గంలోని కొత్త గొల్ల పాలెంకు ముఖ్యమంత్రి చంద్ర బాబు రానున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో భేటీ కానున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబం ధించి అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. ఇక్కడి సముద్రతీరప్రాంత గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన దోహద పడుతుందన్న ఆలోచనతో స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పెదగంజాం ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఎప్పటినుంచో వెనుకబాటుతనంతో ఉన్న ఇక్కడి 2లో

సిఎం పర్యటనపై ఆశలెన్నో..?

(మొదటిపేజీ తరువాయి)

తీరప్రాంతాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు నియోజకవర్గం, మోటుపల్లి - పెదగంజాం గ్రామాల మధ్య తీర గ్రీన్‌ఫీల్డ్ పోర్టు, నౌకల తయారీ కేంద్రం స్థాపించాలని కోరుతూ స్థానికంగా సర్వేచేసి నివేదిక రూపొందించారు. కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే గత ఎన్నికల సమయంలో పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లులో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీంతో పాటు కొమ్మమూరు కాలువ ఆధునీకరణకు నిధులు, గుంటూరు ఛానల్ పూర్తికి నిధుల మంజూరు హామీలు ఉన్నాయి.

జిల్లా ఏర్పడిన అనంతరం బాపట్లలో ఉన్న మానవ వనరుల కేంద్ర భవనాలు, క్వార్టర్లలో జిల్లా కార్యాలయాలు కొన్నింటిని ఏర్పాటు చేశారు. జిల్లా కార్యాలయాలన్నీ ఒక చోటకు చేర్చే కృషి జరగలేదు. ప్రస్తుతం జిల్లా కలెక్టరేట్ ఉన్న ప్రదేశంలోనే నూతన పరిపాలనా భవనాల నిర్మాణానికి కావలసిన స్థలం ఉంది. భవన నిర్మాణాలు జరగాల్సి ఉంది. రానున్న కాలంలో జిల్లా అభివృద్ధికి ఎన్నో అనుకూల అంశాల్లో పర్యాటక రంగం ఒకటి. జిల్లాలో 103 కిలోమీటర్ల మేర సముద్రతీరం ఉంది. సూర్యలంక నుంచి వాడరేవు, రామాపురం, చినగంజాం వరకు తీరంలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. ఇందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నిధులు మంజూరు కావాలి. జిల్లా కేంద్రంలో రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల, 300 పడకలతో బోధనాసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు పునాదుల్లోనే ఆగిపోయాయి. నిధులు విడుదల కాక మెడికల్ కళాశాల పనులు గత ప్రభుత్వ హయాంలోనే నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక గుత్తేదారు ఇక్కడి నుంచి సామాన్లు తీసుకొని వెళ్లిపోయారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది. జిల్లాలోని నిజాంపట్నం వద్ద రూ.451 కోట్ల అంచనాతో నిర్మాణం చేపట్టిన ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తిచేయాల్సి ఉంది. చీరాల వాడరేవులో రూ.450 కోట్లతో ఫ్లోటింగ్ హార్బర్ గత ప్రభుత్వ హయాంలోనే మంజూరైంది. పనులు మొదలుపెట్టలేదు. కారణాలు తెలియదు. కానీ నిధులు కుదించి ఇక్కడ రూ.150 కోట్లతో లోకాస్ట్ ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి నూతన ప్రతిపాదనలు చేశారు. ఇక్కడ పూర్తిస్థాయి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జిల్లాలోని నిజాంపట్నం దిండి వద్ద సమీకృత ఆక్వా పార్కు నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది.

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చీరాలలో చేనేత పార్కు నిర్మాణం చేపట్టి చేనేత వత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచాల్సి ఉంది. ప్రతి సంవత్సరం తుపాన్లు, భారీవర్షాల కారణంగా పంటలు మునిగి రైతులు కోట్ల రూపాయల మేరకు నష్టపోతున్నారు. పంట కాలువలు, మురుగు కాలువల్లో విపరీతంగా తూడుకాడ, జమ్ము పెరిగిపోయింది. గడిచిన కాలమంతా కాలువల్లో పూడికలను తీయలేదు. కూటమి ప్రభుత్వ హయాంలో అయినా జిల్లాలో పంటకాలువలు, మురుగు కాలువల మరమ్మతుల పనులు చేపట్టి పూర్తి చేయాల్సి ఉంది.

కాగా కూటమి ప్రభుత్వంలో ఇప్పటికి మూడు పర్యాయాలు జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. బాపట్ల జిల్లా అభివృద్ధికి కలెక్టర్ పలు విజన్‌లతో కూడిన నివేదికలు ఇచ్చారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదంటూ దేనికీ కూడా నిధులు మంజూరు చేసిన పరిస్థితి లేదు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని రుద్రవరం గ్రామంలో కూకట్ల కోటయ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఒంగోలు స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో 1-4-2025 మంగళవారం ఉదయం 8 గంటల నుంచి రుద్రవరం గ్రామంలోని మంచినీటి ట్యాంకు దగ్గర ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి శుక్లాలు, నీటి కాసులు, కంటి పొరలు, చిన్న పిల్లలకు కంటి సమస్యలపై ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కూకట్ల కోటయ్య ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు.

పాస్టర్ ప్రవీణ్ మరణంపై

విచారణ జరపాలని క్యాండిల్ ర్యాలీ

ప్రజాశక్తి-మద్దిపాడు

పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై న్యాయ విచారణ జరపాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురాం అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో పాస్టర్స్ యూనియన్, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాస్టర్ జోషి అధ్యక్షతన క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ దేశంలో ఉండే మతోన్మాద పార్టీ మతాన్ని రెచ్చగొట్టే విధంగా పరిపాలన చేస్తూ మతం మత్తులో మనిషిని చంపే విధంగా కొంతమంది మూర్ఖులు ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ప్రవీణ్ పగడాల మరణం వెనుక ఉన్న వారిపైన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దృష్టిని పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత క్రిస్టియన్లపై దాడులు జరగకుండా ఆపాలని, ప్రవీణ్ పగడాల కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మతికి గల వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ప్రవీణ్ కుటుంబానికి, మైనార్టీ, క్రైస్తవ మతాలకు రక్షణ కల్పించాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రవీణ్ మృతిపై రిటైర్డ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఉబ్బా వెంకటేశ్వర్లు, కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం ముమ్మాటికి మతోన్మాదుల హత్యేనని, ప్రభుత్వం దీనిని యాక్సిడెంటుగా చిత్రీకరించే ప్రయత్నిస్తోందని విమర్శించారు. మండల పాస్టర్స్ యూనియన్ నాయకులు బత్తుల సుబ్బారావు, రత్నకుమార్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ సోషల్ మీడియాలో పదే పదే తమకు ప్రాణహాని ఉందని చెబుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా, ఆయనకు సరైన భద్రత కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి కారణమని, ఈ ఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్ రాఘవ, బి లాజరు, విశ్వాసరావు, రత్నకుమార్, కిషోర్, పౌలు, సీమోను, అబ్రహం, కెవిపిఎస్ నాయకులు కాకుమాను సుబ్బారావు పాల్గొన్నారు.

మద్దిపాడులో మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకుడు రఘురాం

ఉప్పుగుండూరులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

నాగులుప్పలపాడు: పాస్టర్ ప్రవీణ్‌పై దాడి చేసి హత్య చేయడాన్ని ఖండిస్తూ మండలంలోని ఉప్పుగుండూరులో పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గంగమ్మ హోటల్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ మాట్లాడుతూ భారతదేశంలో ఎవరు ఏ మతమయినా అనుసరిస్తారని, అన్నిమతాలు సమానమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఒక పాస్టర్‌పై మతోన్మాదంతో దాడి చేసి హతమార్చడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

మాదాల నారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సభ్యులు మాదాల నారాయణ మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి

కూనంనేనివారిపాలెం సిపిఎం సీనియర్ సభ్యులు మాదాల నారాయణ(68) మృతి చెందారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. సోమవారం ఆయన భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామమైన కూనంనేనివారిపాలెం తరలించారు. మాదాల నారాయణ మొదటి నుంచి సిపిఎం సభ్యునిగా కొనసాగుతూ వచ్చారు. నిబద్ధత గల సభ్యునిగా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేశారు. ఆయన భౌతికాయాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, మాజీ జిల్లా కార్యదర్శి పూసపాటి వెంకటరావు, జాల అంజయ్య, జిల్లా నాయకులు పమిడివెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు టి రామారావు, కె చిన్నపరెడ్డి, బెజవాడ శ్రీనివాసరావు, పొత్తూరి సురేష్, కంకణాల వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, పమిడి రామారావు, కొల్లూరు అక్కయ్య, నల్లూరి కృష్ణయ్య, పులి ఓబుల్ రెడ్డి, ఎం నర్సింగారావు, పి నరసింహారావు, డి సుధాకర్, పలువురు నాయకులు మాదాల నారాయణ భౌతికాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయంత్రం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

మార్కాపురంలో క్షుద్ర పూజల కలకలం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని చెన్నకేశవనగర్ సమీపంలోని సంక్రాంతి మండపం దగ్గర క్షుద్ర పూజలు జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి వేళ ఈ పూజలు జరిగినట్లు తెలుస్తోంది. నివాసాలకు అతి దగ్గరలో జరగడంతో స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. క్షుద్ర పూజలు ఎందుకు చేశారు. ఎవరి కోసం అనేది చర్చగా మారింది. ఇలాంటి పూజలతో ఏమీ కాదని తెలిసినా... జనంలో మాత్రం భయం పోలేదు.

క్షుద్ర పూజలు నిర్వహించిన ప్రదేశం

ప్రభల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

రామతీర్థం మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని గంగమ్మ జాతర ఏప్రిల్ 12వ తేదీన జరుగుతున్న నేపథ్యంలో ప్రభల ఏర్పాటు ప్రారంభమైంది. టిడిపి, వైసీపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రభల నిర్మాణ పనులను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. వైసిపి ప్రభ నిర్మాణ పనులను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. టిడిపి ప్రభ నిర్మాణ పనులను టిడిపి జిల్లా నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కందిమల్ల గంగాధర్‌రావు టెంకాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నర్రా నాగరాజు, ఏ శేషయ్య, సుబ్బారావు, గోగినేని శీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

గ్రోత్ సెంటర్లో డిఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రోత్ సెంటర్‌లో సోమవారం డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా సరఫరా జరుగుతుందన్న సమాచారం మేరకు, అసాంఘిక శక్తులు జిల్లాలో ప్రవేశించకుండా తగు చర్యలు తీసుకునేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు డిఎస్‌పి తెలిపారు. ఆయన వెంట ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, టూ టౌన్ సిఐ ఎం శ్రీనివాసరావు, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఎస్ఐలు శివరామయ్య, పున్నారావు, నాయక్, సిబ్బంది ఉన్నారు.

వాహనాల తనిఖీ చేపట్టిన డిఎస్‌పి శ్రీనివాసరావు

సర్టిఫికెట్ పోయినది.

నందూరి వర్షిని ,తండ్రి వెంకటరమణ రాజు అను నాకు చెందిన "పదవ తరగతి మార్కుల లిస్టు "సర్టిఫికెట్ పోయినది. గత మార్చి నెల 24వ తేదీన బైటమంజులూరు నుండి మోటార్ సైకిల్ పై పంగులూరు వెళుతుండగా, సర్టిఫికెట్ పెట్టిన బ్యాగు ఎక్కడో పోయినది. తరువాత వెతికిన కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

నందూరి వర్షిని.
తండ్రి వెంకటరమణ రాజు.
బైటమంజులూరు గ్రామం.
జె. పంగులూరు మండలం.
బాపట్ల జిల్లా.
సెల్ నెం : 9912012320.

ఆటోను ఢీకొన్న కారు

15 మంది కూలీలకు గాయాలు

చిన్నగంజాం టోల్ గేట్ సమీపంలో ఘటన

మిరప కోతలకు వెళ్లి వస్తుండగా ప్రమాదం

ప్రజాశక్తి-చీరాల

పొట్టకూటి కోసం పనులకు వెళ్లి తిరిగి వస్తున్న కూలీల ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో 15 మందికి గాయాల య్యాయి. ఈ సంఘటన చిన్నగంజాం మండలం టోల్ గేట్ సమీపంలో జాతీయ రహదారిపైన సోమవారం జరిగింది. క్షతగాత్రులు తెలిపిన వివరాల ప్రకారం.. చీరాల మండలం బోయినవారిపాలెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు మిరపకాయ కోతలకు నాగులప్పపాడు వెళ్లారు. పని ముగించుకొని చీరాలకు ఆటోలో తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ నేపథ్యంలో చినగంజాం టోల్‌గేట్ సమీపం లోకి వచ్చే సరికి రంజాన్ పండుగ సందర్భంగా చీరాల లోని స్నేహితులను కలిసి తిరిగి ఒంగోలు జాతీయ రహ దారిపై మార్టూరు వెళుతున్న కారు వేగంగా ప్రయాణిస్తూ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు రోడ్డు పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లగా ఆటోలో ప్రయాణిస్తున్న సుమారు 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. కాగా క్షతగాత్రులు అందరూ బోయినవారిపాలెం గ్రామస్తులుగా తెలిసింది. ఈ ఘటనలో కారు డ్రైవర్ సమీర్‌కు తీవ్ర గా యాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. డ్రైవర్ వెంటే కూర్చుని ఉన్న శంషా ద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ప్రయాణిస్తున్న కూలీ లలో కొమ్మనబోయిన పోలేరమ్మ, ఏసమ్మ, హైమావతిలకు తీవ్ర గాయాలు కాగా మరికొందరికి స్వల్ప గాయాలయ్యా యి. ప్రస్తుతం వారందరికీ చీరాల ఏరియా వైద్యశాలలోనే వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అవుట్ పోస్ట్ పోలీసులు క్షతగాత్రుల నుంచి వివరాలు సేకరించారు. డ్రైవర్ అతివే గంతో కారును నడుపుతూ ఆటో పైకి దూసుకు రావడంతో ప్రమాదం జరిగిందని క్షతగాత్రులు చెబుతున్నారు. సమా చారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే కొండయ్య

కూలీలు ప్రయాణిస్తున్న ఆటో రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య స్పందించారు. హుటాహుటిన చీరాల ఏరియా వైద్యశాలకు చేరుకొని బాధితులను పరామర్శించారు. గాయపడిన వారి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ పూట కూడా కూలి పనికి వెళ్లి వస్తున్న వారికి ఇలా జరగటం బాధాకరం అన్నారు. ఆటో డ్రైవర్లు డబ్బుల కోసం పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళుతూ ఉండటంతోనే ఆటోలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. 15 నుంచి 20 మంది ఒకే ఆటోలో ప్రయాణం చేయడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కొండయ్య హెచ్చరించారు. కారు డ్రైవర్ వెంట కూర్చున్న శంషాద్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా అతను ఇతర రాష్ట్రానికి చెందిన వారు కావటంతో ఖర్చులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మృత దేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మండలంలోని ఉప్పుగుండూరు హైస్కూల్ సమీపంలో రజకుల క్వారీ కుంటలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం జరిగింది. వివరాల మేరకు.. క్వారీకుంటలో వ్యక్తి మృతదేహం తేలియాడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం తెలిపారు. దాంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి పంచనామా నిర్వహించి పోస్ట్‌మార్టం కోసం ఒంగోలు తరలించారు. మృతి చెందిన వ్యక్తికి 30 నుంచి 40సంవత్సరాల వయస్సు ఉంటుందని, తెల్లచారల చొక్కా, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. రెండు రోజుల క్రితమే మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. సంఘటనా స్థలంలో మద్యం, వాటర్ బాటిళ్లు ఉండటంతో మద్యం సేవిస్తూ ప్రమాదవశాత్తూ క్వారీ కుంటలో పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి సంబంధించిన ఆధారాలు లభించలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.శ్రీకాంత్ తెలిపారు.

పేదలకు ఉచిత వైద్యం హర్షణీయం

ప్రజాశక్తి-వేమూరు

సామాజిక సేవా దృక్పథంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అన్నారు. మండల పరిధిలోని బలిజేపల్లిలో సోమవారం డొనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సభ్యుల ద్వారా తెలుసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో గుంటూరుకు చెందిన ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ తేజస్విని జల్లేపల్లి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అచింతెట్టి అన్వేష్ వైద్య సేవలు అందించారు. ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ బృందం ఎల్.బి రాకేష్, ఎం.రాజ్ కుమార్, జె.అనుపమ్, దేవరాజ్, హర్షిత, సాహెబా పాల్గొన్నారు.

పాస్టర్ మృతిపై నిజాలు నిగ్గుతేల్చాలి

ప్రజాశక్తి-అద్దంకి

పాస్టర్ ప్రవీణ్ మృతిపై నిజాలు నిగ్గుతేల్చాలని రాంనగర్ నుంచి బంగ్లా రోడ్డు లోని అంబేద్కర్ బొమ్మ వరకు నియోజకవర్గంలోని పాస్టర్లు శాంతియుత నిరసన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ఆ కుటుంబంకానికి ప్రభుత్వం తరపున న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఆర్.భాస్కర్, ఏ.బర్నబాస్, కె.రామారావు, సిహెచ్. షద్రక్, రమేష్ గాంధీ, యోన, శ్యామ్, ఇశ్రాయేలు, పాపారావు, ఎం.ఆనందరావు, నిరీక్షణ ప్రసాదు, జ్యోతి రమేష్ బాబు, నక్కా కాంతారావు, మందా జోసెఫ్, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

బొలిశెట్టి శ్రీనివాసరావు సన్మానిస్తున్న సంఘ సభ్యులు

'పద్మశాలీయ' ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి-బట్టిప్రోలు

పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో పలువురికి ఉగాది పురస్కారాలను అందజేశారు. స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్య, సాంస్కృతిక, కళలు, సామాజిక సేవా రంగాలలో ప్రముఖులైన వంగర చలమయ్య సిద్ధాంతి, బొలిశెట్టి శ్రీనివాసరావు, దొంతు ప్రభావతి, కొతరపు నాగేంద్రం, కటకం సాంబశివరావు, పచారు హరికృష్ణ గార్లకు ఈ ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు అందుతుందని సంఘ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రహీతలకు పద్మశాలి సంఘం అధ్యక్షులు రామనాథం రామకృష్ణ అభినందనలు తెలిపారు.

ఆలయానికి విగ్రహాల బహూకరణ

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరులోని అభయాంజనేయ స్వామి దేవాలయానికి శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి పంచలోహ కళ్యాణ విగ్రహాలను తిమ్మరాజుపాలెంకు చెందిన నర్రా రామయ్య, శిరీష దంపతులు బహూకరించారు. సోమవారం ఈ విగ్రహాలను తిమ్మరాజుపాలెంలోని దాత స్వగృహం నుంచి ఊరేగింపుగా దేవస్థానం వద్దకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ విగ్రహాలతో 6న శ్రీ రామనవమి సందర్భంగా దేవస్థానంలో కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-పర్చూరు

ఉగాది సందర్భంగా పర్చూరు వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో శనగవరపు లక్ష్మీ నరసింహ శాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం పంచాంగాలను భక్తులకు అందజేశారు. స్వామివారికి ఈ సందర్భంగా విశేష అలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ధూమా నాగేశ్వరరావు, చైర్మన్ రావు వారి వెంకట శివప్రసాద్ ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు గంగ వాటర్ ప్లాంట్‌లో పనిచేసిన ఉద్యోగి అంది వెంకట్రావుకు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు ఆధ్వర్యంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని క్లబ్ అధ్యక్షుడు కృష్ణమోహన్ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కోమటి ఆంజనేయులు, పంబి సదానంద రెడ్డి, పాబోలు వెంకన్న, కోట శ్రీనివాసరావు, మున్నంగి వెంకటసుబ్బయ్య, నాగభైరు శ్రీనివాసరావు, నాగబడి సుబ్బారావు, పాబోలు ఉదయభాస్కర్, కోట హరిప్రసాదరావు, పోలిశెట్టి చంద్రం, గడ్డిపాటి శ్రీనివాసరావు, తేళ్ల రమేష్ చంద్ర, జువ్వాది సుధాకర్, రోటరీ గంగ సిబ్బంది పాల్గొన్నారు.

1.29 కోట్ల పనిదినాలు కల్పించాం

కలెక్టర్ తమీమ్ అన్సారియా వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1.35 కోట్ల పని దినాలు కల్పించుట లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 1.29 కోట్ల పనిదినాలు (96 శాతం) కల్పించినట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. జిల్లాలో 2.95 లక్షల కుటుంబాలలోని 5.06 లక్షల మంది వేతనదారులకు పనులు కల్పించి, వేతనాల రూపంలో రూ.272 కోట్లు చెల్లించామన్నారు. ఈ పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 4 లక్షల 42 వేల కుటుంబాలకు జాబ్ కార్డులు మంజూరు చేశామన్నారు. పథకంలో భాగంగా గ్రామాలలో మౌలిక వసతులైన పశువుల ఏడ్స్, సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, సుస్థిర వసతులైన గ్రామీణ ప్రజలుకు రైతుల పొలంలో పంట సంజీవనీలు నిర్మించామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పథకంలో గ్రామీణ మౌలిక సదుపాయాల పనులలో రూ.180.70 కోట్ల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, బిటి రోడ్లు, టూరిజం రోడ్లు, ఎస్‌సి, ఎస్‌టి కాలనీలు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి 1369 పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు 1180 పనులు సంబంధించి క్షేత్ర స్థాయిలో నిర్మాణం పూర్తి చేశామన్నారు. 141 పనులు పురోగతిలో ఉన్నాయని, ఇందుకు రూ.132.02 కోట్లు ఖర్చు చేశామన్నారు.

2025-26లో చేపట్టబోవు పనుల ప్రణాళిక:

ఆర్థిక సంవత్సరంలో రాబోయే 3 నెలలకు మహాత్మా గాంధీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని కూలీలకు 1.11 కోట్ల పని దినాలను 2.95 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా లక్ష్యాలు నిర్దేశించి తదనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాబోవు మూడు నెలలకు సంబంధించి పథకంలో చేపట్టబోయే పంచ ప్రాధాన్యాలైన పశువుల నీటి తొట్లెల నిర్మాణం, నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్ల నిర్మాణం పూర్తి చేయటం, పంట కాలువ పూడిక తీయటం, సాగు నీటి చెరువుల పూడిక తీయటం వంటి పనులను ప్రతి గ్రామంలో చేపట్టటం, సగటు కనీస వేతనం రోజుకు రూ.290 నుంచి 300 తగ్గకుండా ఉండేలా సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు.

పశువుల నీటి తొట్లెల నిర్మాణం :

నిత్యం పశువులు/ మేకలు తిరిగే దారుల వెంట తాగు నీటి వసతి ఉన్న బోరు/పంచాయతీ కుళాయి వద్ద పశువుల నీటి తొట్టె నిర్మించటంతో మూగ జీవాల దాహాన్ని తీర్చటానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వ స్థలంలో ఈ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ప్రకాశం జిల్లాలో వీటికి గాను 4.72 కోట్ల అంచనా వ్యయంతో 1475 పశువుల నీటి తొట్లెల నిర్మాణం లక్ష్యంగా నిర్ణయించామన్నారు. వీటిని ప్రతి గ్రామం లో పశుసంవర్ధక శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ పనులను రెండు వారాలలో పూర్తి చేసేలా ఆదేశించామన్నారు.

ఫీడర్ ఛానల్‌లో పూడికతీత

ప్రతి 32 సంవత్సరాలకు ఒకసారి ఫీల్డ్ ఛానల్ /ఫీడర్ ఛానల్‌లో అవసరాన్ని బట్టి పూడికతీత పనులు చేపట్టడం ద్వారా చివరి భూములకు నీటి సౌకర్యం అందుతుందన్నారు. తద్వారా సాగు నీరు అంది పంట ఉత్పత్తి పెరుగుతుందన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 4043 కిలోమీటర్ల లక్ష్యంగా రూ.101.70 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు తయారు చేశామన్నారు.

చెరువుల పూడికతీత, పునరుద్ధరణ పనులు

గ్రామాలలో ఉన్న చెరువులలో పూడిక తీయటం ద్వారా రాబోవు వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవచ్చన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 546 చెరువులలో పూడిక తీత పనులను చేపట్టాలని, ఇందుకు రూ.54.60 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు.

పల్లె పుష్కరిణి, కోనేరుల పునరుద్ధరణ

గ్రామాలలో ఉండే చెరువులను కేవలం వ్యవసాయ అవసరాలకి కాకుండా వాటిని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన కూడలి ప్రదేశాలుగా అభివృద్ధి చేసుకుంటూ చెరువుపై మొక్కలు పెంచడం, వాకింగ్ ట్రాకులు నిర్మిస్తున్నామన్నారు. ప్రజా కూడలి ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో జాతీయ మరియు రాష్ట్ర రహదారుల వెంట ఉన్న చెరువులలో పూడిక పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను గ్రామ జనాభా 1000 పైబడి ఉండి, చెరువు విస్తీర్ణం కనీసం ఒక ఎకరం నుండి 5 ఎకరాల వరకు, 8 నుండి 12 నెలల వరకు నీటి నిల్వ ఉండి చెరువులను మండలానికి కనీసం రెండింటిని తీసుకోవాలన్నారు. వీటిని రాష్ట్ర, జిల్లా మండల స్థాయి అధికారులు దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలన్నారు.

'నల్లబర్లీ' రైతులను ఆదుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లాలో నల్లబర్లీ పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన జిల్లా పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులు స్వేదాన్ని రక్తంగా మార్చి శ్రమించి పంటలు సాగు చేశారన్నారు. ఏప్రిల్ 1న సామాజిక పింఛన్‌ల పంపిణీకి బాపట్ల జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలో నల్లబర్లీ పొగాకు రైతుల, ఇతర రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కొత్త పెన్షన్లు ఎప్పుడు ఇస్తారో ముఖ్యమంత్రి ప్రకటించాలన్నారు. జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో నల్లబర్లీ పొగాకును ఎకరానికి రూ.1.5 లక్షలు పెట్టుబడి పెట్టారని తెలిపారు. ముందు ప్రైవేట్ కంపెనీలు మంచి ధర ఇస్తామని ప్రోత్సహించాయని, ఇప్పుడు కొనుగోలు చేయని పరిస్థితిలో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. దళారులు క్వింటాకు రూ.4 వేల కన్నా ఎక్కువకు కొనడం లేదన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకొని నల్లబర్లీ పొగాకును గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెరుకుపల్లి, పిట్టలవానిపాలెం, కర్లపాలెం, బాపట్ల మండలాల్లో పచ్చిమిర్చి ధర పూర్తిగా పతనమైందన్నారు. దీనిపై రైతులు ఆందోళన చేపట్టినప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదన్నారు. వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖలు పట్టించుకోవాలన్నారు. పచ్చిమిర్చి రైతుకు కోత ఖర్చులు సైతం రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్న, మినుము సాగు చేసినా రైతులు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయటం లేదని ఆందోళన చెందుతున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర ద్వారా నివాస ప్రాంతాలలో అనేక సమస్యలు గుర్తించి స్థానిక అధికారులు దృష్టికి అర్జీల రూపంలో తీసుకువెళ్ళినా పరిష్కారం జరగలేదన్నారు. పట్టణాల్లో అరకొరగా మంచినీళ్ల సరఫరా సమస్య, దోమలు సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు. జిల్లాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చిన ప్రాంతాల్లో రోడ్లు, కుళాయిలు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు లాంటి సదుపాయాల కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా స్థానిక సమస్యలు పరిష్కారం చేయని నేపథ్యంలో ఎక్కడికక్కడ ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని గంగయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు టి.కృష్ణమోహన్, ఎన్.బాబూరావు, సి.హెచ్.మణిలాల్ పాల్గొన్నారు.

రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం

అధ్యక్షుడిగా సాంబశివరావు

ప్రజాశక్తి-బాపట్ల

నియామకపత్రం అందుకుంటున్న దృశ్యం

మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర మొదటి అధ్యక్షులుగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం ఎంపీటీసీ సభ్యులు, జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయి మాజీ సైనిక సంక్షేమ సంఘం సంఘానికి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల చరిత్రలో మొట్ట మొదటి సారి ఎన్నికల ద్వారా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన తాండ్ర సాంబశివరావుతో రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం విజయవాడలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో సోమవారం రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ కె.గోవిందరావు, గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావుల సమక్షంలో నిర్వహించినట్లు సాంబశివరావు బాపట్లలో తెలిపారు. రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా పట్నం విశ్వేశ్వర రావు (అనంతపురం), ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్ (రాజమండ్రి), సహాయ కార్యదర్శి ఇళ్ల మన్మధ రావు(శ్రీకాకుళం) కోశాధికారి కె.ఉమామహేశ్వర రావు (విజయవాడ)లు ప్రమాణం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. మాజీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో బాపట్ల చేరుకున్న తాండ్ర సాంబశివరావుకు పట్టణ ప్రజలు ఘన స్వాగతం పలికారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

కొత్త గొల్లపాలెంలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

ప్రజాశక్తి- చిన్నగంజాం, వేటపాలెం

సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. చిన్నగంజాం మండలంలోని పెద్దగంజాం పంచాయతీ, కొత్త గొల్లపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రజాసేవలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మన ఊరికి వస్తున్నారని ఆయనను ప్రజలందరూ ఆహ్వానించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన గ్రామం మొత్తం తిరిగి చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, సర్పంచి నక్కల కృష్ణ, పొద వీరయ్య, నాయుడు హనుమంతరావు, నక్కల వీర రాఘవులు, కుంద్రగుంట శ్రీహరి, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాటు కోళ్ల పెంపకంతో ఆదాయం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

నాటు కోళ్ల పెంపకం ద్వారా మహిళలు అదనపు ఆదాయం సమకూర్చుకొని జీవనోపాధిని మెరుగుపరచుకోవచ్చని ఎఫెర్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జివి మోహన్ రావు అన్నారు. స్థానిక ఎఫెర్ట్ సంస్థ కార్యాలయంలో సోమవారం 30 మంది నిరుపేద మహిళలకు 30 నాటు కోళ్ల యూనిట్లు పంపిణీ చేశారు. ఆరంజ్ ఎలిఫ్యాంట్ అమెరికా సంస్థ ఆర్థిక సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకారం సంస్థ కార్యదర్శి అనురాధ మాట్లాడుతూ మహిళలు ప్రతినిత్యం కూలీ పనుల ద్వారా కొంత మొత్తాన్ని కుటుంబ అవసరాలకు సంపాదించుకుంటున్నారని, నాటు కోళ్ల పెంపకం ఉపాధిని పెంపొందించుకునేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎ.కోటేశ్వరరావు, కార్యదర్శి సాంబశివరావు, రోటరీ సభ్యులు అంకమ్మ చౌదరి, టి.సాంబశివరావు, జి.శ్రీనివాసరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

మండలంలోని కొమ్మాలపాడు, ఏల్చూరు, కొప్పరం గ్రామాల్లో సోమవారం ముస్లింలు వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆయా గ్రామాలలోని ఈద్గా మసీదుల నుంచి నల్ల రిబ్బన్లతో నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. కొమ్మాలపాడులో సీపీఎం నాయకులు షేక్ మొహిద్దీన్ భాష మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ భూములపై తెచ్చిన చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల నుంచి తమ నిరసన గళాన్ని ముస్లిం సమాజం వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ముస్లిం ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ముస్లింలకు న్యాయం చేసే విధంగా కేంద్రంలోని బిజెపికి వ్యతిరేకంగా తమ గళాన్ని విప్పి ముస్లింలను ఆదుకోవాలన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం ముస్లింలు ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టే విధంగా ప్రతి ఒక్కరు నడుంబిగించాలన్నారు. మేధావులు, విద్యావేత్తలు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని ముస్లిం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్ల రిబ్బన్లతో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నిరసన

నిజాంపట్నం: ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు వక్ఫ్ సవరణ బిల్లు 2024కి వ్యతిరేకంగా నిజాంపట్నం ఈద్గా వద్దకు నమాజ్ ప్రార్థనలు చేసేందుకు వచ్చిన ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు కట్టుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించాలని అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలోని 43 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.22,82,304 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

మంత్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

మంత్రులకు ఎమ్మెల్యే స్వాగతం

ప్రజాశక్తి-చీరాల

బాపట్ల జిల్లా చినగంజం మండలంలోని కొత్త గొల్లపాలెంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా సభా ప్రాంగణము, ఏర్పాట్లను పరిశీలించటానికి వెళుతున్న మంత్రులను ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పార్టీ కార్యాలయానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయానికి వచ్చిన బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మలను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో వారు పార్టీ క్యాంపు కార్యాలయంలో కొద్ది సేపు బస చేశారు. ఈ సందర్భంగా చీరాల ప్రాంత అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే కొండయ్యతో చర్చించడం జరిగింది. అనంతరం క్యాంప్ కార్యాలయం నుంచి సిఎం సభా ప్రాంగణానికి బయలుదేరి వెళ్లారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

మంత్రి అనగాని సత్యప్రసాద్

పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రేపల్లె

గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని చాత్రగడ్డలో సోమవారం సనాతన వేదాంత నిష్ఠ శ్రమ పాఠశాలకు దాతలు అందించిన రూ.9 కోట్ల నిధులతో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాదానం మహాదానం అనే విషయాన్ని గుర్తించి వందేళ్ల కిందటే దాతలు వీరమాచినేని ఆంజనేయ శాస్త్రి, మైనేని రాజగోపాల్ రావు, వెలగపూడి రామకృష్ణ, మైనేని సీతారామయ్య గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ పాఠశాలను తీర్చిదిద్దుతున్న సరస్వతి విద్యామందిర్ కమిటీ సభ్యులను అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. పుస్తకాలు, బూట్లు, యూని ఫామ్, మధ్యాహ్న భోజనం వసతి ఏర్పాటు చేసి కేజీ నుండి పీజీ, విదేశీ విద్య వరకు లక్షలు రూపాయలు అందజేస్తోందని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆ శాఖలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పాలన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, వెలగపూడి రామకృష్ణ, మైనేని సుబ్బారావు, సర్పంచ్ ఉయ్యూరు గంగాధర్ రావు, ఉయ్యూరు సాంబయ్య, జొన్న రామస్వామి, జొన్న వాసు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న మంత్రులు అనగాని, సత్య కుమార్ యాదవ్

నూతన బస్సులను ప్రారంభించిన మంత్రులు

రేపల్లె ఆర్టీసీ డిపోలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 బస్సులను సోమవారం మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో నూతన సర్వీసులను ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రేపల్లె నుంచి తిరుపతికి సర్వీసును ప్రారంభించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ ఆర్టీసీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, డిపో మేనేజర్ ఎస్.సునీల్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
మంగళవారం 1 ఏప్రిల్ 2025

వక్ఫ్ చట్ట సవరణ

బిల్లును వెనక్కి తీసుకోవాలని నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లుకు వ్యతిరేకించాలని కోరుతూ ముస్లింలు నిరసన తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లింలకు అండగా ఉంటానని చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రంజాన్ ఈద్ నమాజ్ అనంతరం ముస్లింలు తమ చేతులకు నల్ల రిబ్బన్ కట్టుకుని స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం నేతలు మాట్లాడుతూ గత పార్లమెంటులో వక్ఫ్ చట్ట సవరణ జాయింట్ పార్లమెంటరీ కమిటీని నియమిస్తూ సవరణలపై అభ్యంతరాలు అభిప్రాయాలు సేకరించి ప్రజా స్వామ్య బద్ధంగా పార్లమెంట్, ప్రజల, ప్రజా సంఘాల అభిప్రాయాలను సమర్పించాల్సి ఉందన్నారు. జెపిసి ఏకపక్ష ధోరణితో ప్రజల అభిప్రా యాలను, ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను, అభిప్రాయాలను పక్కనపెట్టి తమ ఏకపక్ష విధానాలతో వక్ఫ్ చట్ట సవరణ ప్రతిపాదనలు పంపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తాను అనుకున్న విధంగా ఈ బిల్లును అమలు జరుపుకునేలా చేసుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. గతంలో అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం సమాజానికి తానెప్పుడూ అండగా ఉంటానని వాగ్దానం చేశారన్నారు. నేడు ముస్లిం సమాజానికి అండ అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల పక్షాన ఆలోచించి వక్ఫ్ సవరణ బిల్లు ను వ్యతిరేకించాలన్నారు. పార్లమెంట్ రాజ్యసభలో రాష్ట్రప్రభుత్వం బిల్లును వ్యతిరేకిస్తే దేశంలోని ముస్లింలందరికీ గొప్ప మేలు చేసిన వారవుతారన్నారు. వక్ఫ్ కౌన్సిల్ బోర్డులో ముస్లింయే తరులను సభ్యులుగా చేర్చడం, వక్ఫ్ ఆస్తులను సర్వే కమిషన్ కు బదులుగా, కలెక్టర్ సర్వే చేసేందుకు వీలు కల్పించడం. వక్ఫ్ ట్రిబ్యునల్ నిర్ణయాలను హైకోర్టులో సవాలు చేసేందుకు అనుమతించడం వంటి కీలక మార్పులను బిల్లులో ప్రవేశపెట్టారన్నారు. వక్ఫ్ ఆస్తులను ఉపయోగిస్తున్న వారి విషయంలో జోక్యం చేసుకోకూడదని అనడం ఆక్రమణ దారులను రక్షణ కల్పించడమే తప్ప మరొకటి కాదని విమర్శించారు. వక్ఫ్ భూములు, ఆస్తులు ఏ సామాజిక వర్గం కోసమైతే ఇవ్వబడ్డాయో, ఆ సామాజిక వర్గానికి తీరని నష్టం చేయడమేనిని ఆవేదన వ్యక్తం చేశారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీలోని సభ్యుల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోకుండా ఎన్‌డిఎ కూటమి సభ్యుల ప్రతిపాదనలు ఆమోదించడం, తద్వారా రాజ్యాంగాన్ని ,ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను ఉద్దేశపూర్వకంగానే ఉల్లంఘించారని ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లిం మైనార్టీల విద్య, ఉపాధి ,ఉద్యోగ ,ధార్మిక కార్యక్రమాలను, అభివద్ధిని అడ్డుకోవడ˘మేనన్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛకు హాని కలిగించే చట్టాల వల్ల రాజ్యాంగ మూల స్వభావమే మార్పుకు గురవుతుందన్నారు. రాజ్యాంగాన్ని దేశ ప్రజల హక్కులను ప్రజలే ఐక్యంగా ఉద్యమించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, ధార్మిక నాయకులు నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, అడ్వకేట్ షేక్ కరిముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, ఎస్‌కె.జిలాని,షేక్ గౌస్ బాషా, పఠాన్ హసన్ ఖాన్, షేక్ అబుల్ రవూఫ్, షేక్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు..

నిరసన తెలుపుతున్న ముస్లింలు

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-కొండపి

మైనార్టీల సంక్షేమానికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలతో కలిసి మంత్రి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక అని తెలిపారు. ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దాతృత్యం , దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనల కలయికే ప్రవిత్ర రంజాన్ మాసం అని తెలిపారు. అల్లా ఆశీర్వాదం రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో ఎఎంసి మాజీచైర్మన్ జి.రామయ్యచౌదరి, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, కృష్ణారెడ్డి, వసంతరావు, టిడిపి యూత్ అద్యక్షుడు కాలేషా, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్ :రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఒంగోలు నగరంలోని కొణిజేడు బస్టాండ్ వద్ద ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఖురాన్ సూక్తులు వివరించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వైసిపి ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకర్, వైసిపి నాయకులు ఈద్గా వద్ద ముస్లింలను కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు

ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ

రంజాన్ సందర్భంగా ఒంగోలు నగరం 27వ డివిజన్ టిడిపి నాయకుడు తూము సుబ్బారావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ నాగరాజు, టిడిపి నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ కపిల్ బాషా, పఠాన్ హనీఫ్ ఖాన్, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి పాలూరి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు పోతంశెట్టి దుర్గ, పప్పు శ్రీనివాసరావు, కొప్పురావూరి సురేష్, చీదెళ్ల ఉమా మహేశ్వరరావు, గోళ్ల వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నాయకులు అడుసుమల్లి వెంకట్రావు, కుర్రా ప్రసాద్ బాబు, ఎస్. సుబ్బారావు గుప్తా, మద్దులూరి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రార్ధనలు నిర్వహిస్తున్న మంత్రి స్వామి

రంజాన్ తోఫా అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 100 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. శ్రీరామ్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్రచికిత్స వైద్యనిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని తెలియజేశారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు మస్తాన్‌రావు, ప్రకాశం జిల్లా ముస్లిం హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్‌బాషా, ప్రకాశం జిల్లా ఏసీ అండ్ రిఫ్రిజిరేటర్ అసోసియేషన్ అధ్యక్షుడే షేక్ జానీ, నబీ కరిముల్లా, కరీముల్లా, ప్రముఖ స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేస్తున్న డాక్టర్ చాపల వంశీకృష్ణ

రంజాన్‌తోఫా అందజేస్తున్న షేక్ శ్రీనుబాషా, అయేషా

ఒంగోలు సిటీ : రంజాన్ పండుగను పురస్కరించుకొని కొప్పోలు గ్రామంలోని ఆయేషా మసీద్‌లో మన్‌హ పౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది నిరుపేదలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా మన్‌హ పౌండర్ షేక్ శ్రీను బాషా మాట్లాడుతూ 2016లో మన్‌హ పౌండేషన్‌ను స్థాపించినట్లు తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఈద్ సందర్భంగా నిరుపేదలకు రంజాన్ తోఫా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆయేషా, షేక్ మస్తానయ్య ,షేక్ బుడే , మౌలానా మోసిన్, షేక్ దూద్ సాహెబ్, షేక్ ఆంజనేయులు, శ్రీను బాషా మిత్ర బందం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ కిరణ్‌కుమార్

3 నుంచి 'పది' మూల్యాంకనం

డిఇఒ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూలులో పదో తరగతి మూల్యాంకనం ఈనెల 3 నుంచి 9వరకూ నిర్వహిస్తుననట్లు జిల్లా విద్యా శాఖాధికారి ఎ.కిరణ్‌కమార్ తెలిపారు. పరీక్షల మూల్యాంకనానికి 150 గ్రూపులు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 150 మంది చీఫ్ ఎగ్జామినర్స్, 600 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్స్, 300 మంది స్పెషల్ అసిస్టెంట్స్‌ను తీసుకున్నామన్నారు. గ్రూపులో ఒక సిఇ, ఆరుగురు ఎఇలు, ఇద్దరు స్పెషలిస్ట్స్ ఉంటారన్నారు. పరీక్షల మూల్యాంకనం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. జిల్లాకు మొత్తం 1,90,000 పేపర్లు కేటాయించినట్లు తెలిపారు. స్పాట్ వాల్యూయేషన్‌లో పాల్గొనే వారికి క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. మూల్యాంకన కేంద్రంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు వాటర్, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు చేశామన్నారు. స్పాట్ వాల్యూయేషన్‌కు కేటాయించిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని వారి డిడిఒలను ఆదేశించారు. హాజరు కాని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డిఇఒ హెచ్చరించారు. అదేవిధంగా ఓపెన్ స్కూలు సొసైటీ ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ ఒంగోలు ఎబిఎం జూనియర్ కళాశాలలో ఈనెల 3 నుంచి 7 వరకూ జరుగుతుందని డిఇఒ తెలిపారు.

నేటి నుంచి 30 పోలీస్ యాక్ట్ అమలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం నుంచి ఈనెల 30 వరకూ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున్న ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పోలీస్ ఉన్నతాధికారుల అనుమతి లేకుండా నిర్వహించరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రంజాన్ పండుగ సందర్భంగా ఎస్‌పి తుషార్ ఆదేశాల మేరకు ముస్లింల ప్రార్థనా ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది పటిష్టంగా బందోబస్తు విధులు నిర్వహించారు. ముస్లిం సోదరుల ప్రార్ధనలకు ఎలాంటి ఆటంకాలు, అవాంతరాలు జరుగకుండా, అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రార్ధనా సమయంలెఒ వీధుల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు.

సజీవ సమాధి కావాలనుకున్న కోటిరెడ్డిని నివారిస్తున్న పోలీస్

'జీవ సమాధి' యత్నం భగ్నం

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలంలోని విఠలాపురంలో 47ఏళ్ల కైపు కోటిరెడ్డి బ్రతికుండగానే జీవ సమాధి కోసంఉగాది పండుగ రోజున ప్రయత్నించారు. తన పొలంలో నాలుగు అడుగుల గుంట త్రవ్వి అందులో బట్టలు లేకుండా గుంటలో కూర్చొని పైన రేకేసుకొని తన కుమారుడు చేత మట్టితో బూడిపించాడు. అనంతరం పోలీసులకు తెలియగా పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఎఎస్ఐ మోహన్‌రావు, మరి కొంతమంది పోలీసులు అక్కడకు చేరుకొని మట్టి తీసి వేసిన రేకు తీసి కోటిరెడ్డిని బయటికి తెచ్చారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం తాను జీవ సమాధి కావాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇది చట్టరీత్యా నేరమని పోలీసులు తెలిపారు. అనంతరం గుంటను పూడ్చి ఇంటికి పంపించారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి పోలీసులను అభినందించారు.

మాట్లాడుతున్న డిప్యూటీ తహాశీల్దార్ దేవప్రసాద్

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని తూర్పుచౌటపాలెం మాలపల్లిలో సర్పంచ్ దాసరి నాగేశ్వరావు అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కృష్ణమూర్తి, డిప్యూటీ తహాశీల్దార్ తలారి దేవప్రసాద్ మాట్లాడుతూ బలహీన వర్గాల సమస్యల పరిష్కారవేదిక దృష్టికి తీసుకొస్తే వివిధ శాఖల వారి ఉన్నతాధికారి దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామన్నారు. దళితసేన నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 50ఏళ్ల నుండి దళితుడైన దాసరి పాపయ్య తండ్రి ఏలియా సాగుచేసుకునే భూములను అదే గ్రామసర్వే నెంబర్ 60/6లో 0.24ఎకరాల భూమిని అగ్రకులస్తులు దౌర్జన్యంగా ఆక్రమించిసాగు చేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు సాగు చేసుకున్న భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరారు. రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో విఆర్ఒ జకరయ్య, పంచాయతీ సెక్రెటరీ చక్రవర్తి, ఏఎస్ డబ్ల్యూ ఆఫీసు నుండి వార్డెన్ రామకృష్ణారెడ్డి, బండి దేవప్రసాద్ పాల్గొన్నారు.

నిరసన ర్యాలి నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

ముస్లిం సోదరుల నిరసన

ప్రజాశక్తి - కురిచేడు

వక్ బోర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని కోరుతూ ముస్లింల పవిత్రమైన రంజాన్ పండుగ రోజు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జుమ్మా మసీదు నుండి ఈద్గా వరకు చేతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని శాంతి ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం వంతపాడటం దురదృష్టకరమని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

మంత్రి డాక్టర్ బాలవీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేది తెలుగుదేశం, ఉమ్మడి కూటమి ప్రభుత్వానికే సాధ్యమని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని జాళ్లపాలెం తిరునాళ్లలో టిడిపి ఏర్పాటు చేసిన ప్రభలపై ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన విధంగా పించన్ ఇస్తున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం రూ.వెయ్యి పెంచడానికి ఐదేళ్ళ పట్టిందన్నారు. తల్లికి వందనం ప్రతి బిడ్డకు రూ.15వేలు మే నెలలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు మొదటి విడత ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో తాము అధికారానికి వచ్చిన తర్వాతనే రోడ్ల మరమత్తులు జరిగాని అన్నారు. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన 7నెలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడినప్పటికీ ఎన్నికల లో చెప్పిన విదంగా అన్ని సంక్షేమ పథకాలు చంద్రబాబు నాయుడు అమలు చేస్తానని హామి ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధి టిడిపి ప్రభుత్వం హయాంలోనే జరిగిందని మార్కెట్టెం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. సంగేమేశ్వరం ప్రాజెక్టు ఏర్పడితే మూడు మండలాలు బాగా అభివృద్ధి చెందుతాయని తెలిసి టిడిపి ప్రభుత్వం లో రూ.20 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తే వైసిపి ప్రభుత్వం దానిపై కన్నెత్తేయినా చూడలేదని అన్నారు. ప్రస్తుతం టిడిపి ఉమ్మడి కూటమి అదికారం లోకి రాగానే మరల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చిన తమ కుటుంబం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజి ఎఎంసి చైర్మన్ జి రామయ్య చౌదరి, బత్తుల నారాయణ స్వామి, నరసారెడ్డి, కృష్ణారెడ్డి, వసంతరావు, చవటపాలెం నాయకులు అవదారి రాధకృష్ణ పాల్గొన్నారు.

టిడిపి ప్రభపై మాట్లాడుతున్న మంత్రి స్వామి

ఉద్యోగులకు జూట్ బ్యాగుల పంపిణీ

ప్రజాశక్తి - కనిగిరి

ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ తాలూకా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులకు జ్యూట్ బ్యాగులు సోమవారం పంపిణీ చేపట్టారు. స్థానిక అమరావతి గ్రౌండులో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా ఉండి ప్రజల్లో ప్లాస్టిక్ వాడకం నిషేధంపై చైతన్యం తీసుకొని వచ్చేందుకు కృషి చేయడం అభినంద నీయమని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ సంఘ అధ్యక్షులు పిల్లి వెంకట రమణారెడ్డి, కార్యదర్శి షేక్ హజరత్ అలీ, పెన్షనర్ సంఘం అధ్యక్షుడు తమ్మినేని పెద్దిరెడ్డి, నాగభూషణం, చెన్నయ్య, ఎన్జీఒ కార్యవర్గం సభ్యులు జక్రయ్య, పివిసి కిరణ్ కుమార్, జీవి అరవింద, బి మల్లికార్జున, వెంకట సుబ్బయ్య, సింగంపల్లి రామ్ ప్రసాద్, సతీష్, వెంకటరెడ్డి, రాజేష్, రసూల్, రామప్రసాదరెడ్డి, కెటి నరసింహారావు, హరినారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

పెద్దలకు బట్టలు పంపిణీ చేస్తున్న డాక్టర్ లలిత సాగర్

ప్రజాశక్తి - దర్శి

రంజాన్ సందర్భంగా కురిచేడు రోడ్డులోని ఈద్గా మైదానంలో వద్ద నవాజ్ లో తెలుగుదేశం యువనేత డాక్టర్ కడియాల లలిత సాగర్ పాల్గొని మైనార్టీల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి లోకేష్‌బాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మైనార్టీల హక్కులు, అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈద్గా అభివృద్ధికి తాను వ్యక్తిగతంగా రూ.2లక్షల విరాళంగా ప్రకటించారు. గతంలో మసీదు అభివృద్ధికి ముస్లిం సోదరులు కోరిక మేరకు రూ.7.86 లక్షలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, షేక్ మౌలాలి, కౌన్సిలర్ వలిబాబు, సుభాని, అల్లాబక్షు, దారం సుబ్బారావు, చిన్న, వాసు, కర్నా శ్రీను, సానే సుబ్బయ్య, సంగా తిరుపతిరావు, కౌన్సిలర్‌లు నక్క రంగా, దత్తాత్రేయ, దినకర్, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, చిరంజీవి, చాతరాసి కొండయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

దర్శి : రంజాన్ సందర్భంగా స్థానిక కురిచేడురోడ్‌లో ఈద్గా వద్ద నమాజ్‌లో శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని ప్రార్థనలు చేశారు. ముస్లింల అభివృద్ధికి తమ సొంత ట్రస్టు బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు నుండి రూ.5లక్షల నిధులు కేటాయిస్తామన్నారు. ఈద్గా అభివృద్ధికి జెడ్‌పి నుండి నిధులు కేటాయిస్తామన్నారు. ముస్లిం అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

తాళ్ళూరు : ముస్లిం సోదరులకు అన్ని విధాల అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని తూర్పు గంగవరంలో ప్రార్థనలో పాల్గొన్నారు.

దర్శి : ఈద్గాలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, టిడిపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత సాగర్ ఒకరినొకరు మొట్టమొదటి సారి ఆలింగనం చేసుకున్న దృశ్యం అందరినీ ఆకర్షించింది.

రంజాన్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



సిఎంచే పురస్కారం అందుకుంటున్న అంకబాబు

జర్నలిస్టు అంకబాబుకు పురస్కారం

ప్రజాశక్తి-సిఎస్.పురం

పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబు ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కళా రత్న అవార్డు అందుకున్నారు. కళా రత్న అవార్డు అందుకున్న కొల్లు అంకబాబు గతంలో ఈనాడు, ఉదయం స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేశారు. కళారత్న అవార్డు అందుకున్న అంకబాబును మండలంలోని ప్రముఖులు, మిత్రులు, జర్నలిస్టులు అభినందనల తెలిపారు.

ప్రజలతో మాట్లాడుతున్న యారవ శ్రీనివాసులు

'ఉగ్ర' కాలంలోనే అభివృద్ధి

ప్రజాశక్తి - పామూరు

శాసన సభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ద్వారానే మండలం అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని దొడ్డిపల్లిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో చర్చించారు. ఏప్రిల్ 2న పీసీపల్లి మండలం దివాకరపురం గ్రామంలో బయోగ్యాస్ ప్లాంటు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ మద్దతుతో భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. బయోగ్యాస్ రావటం వలన యువతకు ఉపాధి దొరుకుతుందని, అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఉగాది వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు

ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - కనిగిరి

మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉగాది వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు అరుణ్ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పల్లేటి తిరుపాల్‌రెడ్డి, సాయమ్మ కుమారుడు పల్లెటి మధుసూదనరెడ్డి ధర్మపత్ని మాధవి, కుమారులు శ్రీధర్‌రెడ్డి, బద్రీనాద్‌రెడ్డి 5వేల మంది భక్తులకు అన్నదాన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వరచిన్న సింగారెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, కొలికి ఏడుకొండలు, ఎం రామకృష్ణ, వట్టెం శ్రీను, సుధాకర్, ఎలమంద పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆదాయం రూ.1,68,200

ప్రజాశక్తి-సిఎస్.పురం

మిట్టపాలెం నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.1,68,200 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహ అధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. టికెట్లు అమ్మకం ద్వారా రూ.49,730, ప్రసాదాలు అమ్మకం ద్వారా రూ.29,940, అన్నదానంనకు విరాళం ద్వారా రూ.71,982, పంచామృత అభిషేకంకు విరాళం ద్వారా రూ.16548 వచ్చినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
మంగళవారం 1 ఏప్రిల్ 2025

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పార్థసారథి

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

యువత భరోసా కోసం 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సోమవారం చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో ఏర్పాట్లను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి గొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రభుత్వం బాధ్యతతో పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో 64 లక్షల పెన్షన్లను ప్రతినెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పేదల పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు పట్టిందని ఆయన సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం పెంచడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం విపరీతంగా అప్పులు చేసినప్పటికీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎక్కడా ఆగకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, చీరాల శాసనసభ్యులు ఎం మాల కొండయ్య, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

‘పుట్టంరాజు’కు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-అద్దంకి

సాహితీవేత్త పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సాహిత్య విభాగంఒ ఉగాది పురస్కారం అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం జరిగిన ఉగాది పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి సాహిత్య విభాగంలో ఉగాది పురస్కారాన్ని సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ పురస్కార ప్రదానం సందర్భంగా వారణాసి రఘురామశర్మ, ఈఈ మస్తాన్ రావు, బీవీ కృష్ణారెడ్డి, చిన్ని మురళీకృష్ణ, గాడేపల్లి దివాకర దత్తు, చప్పిడి వీరయ్య, కేవీ పోలిరెడ్డి, చుండూరి మురళీ సుధాకర రావు, పుట్టంరాజు చక్రధర్, తాండవకృష్ణ, ఇలపావులూరి శేషశ్రీధరశర్మ, ఇలపావులూరి శాయి, కుందా సుబ్బారావు తదితరులు మూర్తిని అభినందించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకుంటున్న పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి

సాహిత్య రంగంలో విశిష్ట సేవలు

పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి ఇప్పటివరకు 11 పుస్తకాలు, రెండు సంకలన గ్రంథాలు రచించారు. వివిధ సంస్థల నుంచి ఇరవైకి పైగా పురస్కారాలు అందుకున్నారు. సృజన సంస్థలో ఉపాధ్యక్షునిగానూ, కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వహించి సాహితీ సేవలందించారు. సాహితీ కౌముది సంస్థ ద్వారా మరియు పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా కవి ప్రముఖులను, కళాకారులను సన్మానించారు.

కులమతాలకు అతీతంగా జీవించాలి

ప్రజాశక్తి-చీరాల

కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని పునీత ఆంథోని చర్చి విశ్వాసులు సిలువతో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మరియమ్మపేట చర్చి నుంచి ప్రారంభమై కారంచేడు మండలంలోని స్థానిక లూర్థు మాత దేవాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ జగన్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ శాంతి, సహనంతో సంతోషంగా ఉండాలన్నారు. కుల, మత, జాతి పరంగా ఎలాంటి గొడవలు లేకుండా అందరూ ఐక్యమత్యంగా ఉండి, సోదర భావంతో, ప్రేమాను రాగాలతో జీవించాలన్నదే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలన్నారు. అనంతరం ప్రార్ధన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చర్చి ఫాదర్‌లు సందీప్, డేవిడ్ వాక్యోపదేశం చేశారు. విశ్వాసులందరికీ ఆత్మీయ ఆహారం ఏర్పాటు చేశారు.

సిలువతో పాదయాత్రలో పునీత ఆంథోనీ చర్చి విశ్వాసులు

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు మండలంలో రంజాన్ వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పంగులూరు, అలవలపాడు, రామకూరు, గ్రామాల్లో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు మాట్లాడుతూ, తోటి వారికి సాయపడటం, సహాయాన్ని అందించటం అల్లా ఇచ్చిన గొప్ప వరమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు సహాయం చేశారు.

పర్చూరు: మండలంలోని ముస్లింలు రంజాన్ పం డుగను సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గత నెల రోజుల నుంచి చేపట్టిన ఉపవాస దీక్షలు నెలవంక కని పించడంతో ముగించారు. పిల్లలు పెద్దలు కొత్త దుస్తులు ధరించి రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రార్థనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పర్చూరులో నిర్మాణం చేపడు తున్న కొత్త మసీదు నిర్మాణానికి దాతలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పేదలకు దానధర్మాలు చేశారు. బం ధుమిత్రులకు మిఠాయిలు పంచిపెట్టారు. పర్చూరులోని ఇందిరాకాలనీలోని మసీదులో, ఉప్పుటూరు, నూతలపాడు, నాగులపాలెం, చెరుకూరు, పోతుకట్ల, తదితర గ్రామాల మసీదులో ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు.

అద్దంకి: పట్టణం, గ్రామీణ ప్రాంతంలోని మసీదుల్లో రంజాన్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కళామందిర్ సెంటర్‌లోని దర్గా వద్ద ముస్లింలు నెల రోజులపాటు నియమనిష్టలతో ఉపవాస దీక్షను ఆచరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు ఒక్కరిని ఒకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని మణికేశ్వరంలో రంజాన్ సందర్భంగా మసీదులో ప్రార్థనలు నిర్వహించారు.

వేటపాలెం: మహమ్మద్ ప్రవక్త చూపిన బాటని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పెద్దమ్మ ఇమామ్ షేక్ అనాస్ సాహెబ్ పిలుపునిచ్చారు. సోమవారం ముస్లింలు కొత్త దుస్తులు ధరించి వేటపాలెంలోని పెద్ద మసీదు, ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆ ఆలింగనం చేసుకున్నారు. ఈ ప్రార్థనల్లో ఇమామ్ అనాస్ ముత్తవల్లి షాబుద్దీన్, షేక్ రఫీ, షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ మస్తాన్ వలి, షేక్ షమీం, షేక్ జిలాని, షేక్ వహాబ్ పాల్గొన్నారు.

ప్రార్థన చేస్తున్న ముస్లింలు

నిజాంపట్నం: పవిత్ర రంజాన్ సందర్భంగా నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు సోమవారం రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని నిజాంపట్నం, దర్వేష్పాలెం, ఎక్స్-మిలటరీ కాలనీ, బావాజీపాలెం, కోపూరివారిపాలెం, అడవులదీవి తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. నమాజ్ అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా కుల, మత తారతమ్యాలు లేకుండా ముస్లిం సోదరులకు వ్యక్తిగతంగా, సామాజిక మద్యమాలలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటారు.

బాపట్ల: పవిత్ర రంజాన్ వేడుకలను ముస్లింలు బాపట్లలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలో ఇస్లాంపేట, జమేదారు పేట మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హిందూ, క్రైస్తవులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కొల్లూరు: పవిత్ర రంజాన్‌ను పురస్కరించుకొని ముస్లింలు కొల్లూరు మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొల్లూరు ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించారు. కొల్లూరు గ్రామం నుంచి ఈద్గా వరకు ర్యాలీకి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు కురాన్ సారాంశాన్ని రంజాన్ విశిష్టతను తెలియజేశారు. ముస్లింలందరూ ఐక్యంగా ఉండి పేదవారికి చేతనైన సహాయం చేయాలని వారు తెలియజేశారు.

పన్ను వసూళ్లు రూ.49.58 కోట్లు

గత ఏడాది కంటే రూ.13.73 కోట్లు పెరుగుదల

ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర పాలక సంస్థలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను, కుళాయి పన్ను కలిపి మొత్తం రూ.49.58 కోట్లు వసూలు చేసినట్లు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గతం కంటే రూ.13.73 కోట్లు అదనంగా పన్ను వసూళ్లు పెరిగినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది గడువు చివరి రోజైన సోమవారం నగర ప్రజలు రూ.కోటీ 60 లక్షల పన్నులు చెల్లించినట్లు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను రూపేణా రూ.30.23 కోట్లు వసూలు కాగా కుళాయి పన్ను రూ.5.62 కోట్లు వసూలైందన్నారు. ఈ ఏడాది (2024-25) స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా ఆస్తి పన్ను రూ.41.04 కోట్లు, కుళాయి పన్ను రూ.8.54 కోట్లు వసూలైందని తెలిపారు. ఈ పన్ను వసూలు పెరుగుదలకు కృషి చేసిన రెవెన్యూ సిబ్బందిని, సచివాలయ సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

కమిషనర్ వెంకటేశ్వరరావు

సీఎం చంద్రబాబుకు సమస్యల స్వాగతం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లాకు రెండోసారి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజా సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తయింది. గత ఏడాది డిసెంబర్ 7న మెగాపేరెంట్, టీచర్ మీటింగ్ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు జిల్లాలోని చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇదే సందర్భంలో ప్రజావేదిక, పార్టీ కేడర్ మీటింగ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా, రేషన్ మాఫియా, భూ అక్రమాల వ్యవహారం జనజీవనాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులపై ప్రతిపక్ష పార్టీలు అనేక ఆరోపణలు సంధిస్తున్నాయి.

ఇష్టానుసారంగా ఇసుక మాఫియా వ్యవహారం సొంత పార్టీలోనే అనేక విమర్శలకు తావిస్తోంది. ఎన్నడూ లేని విధంగా తీర ప్రాంత నియోజకవర్గాల్లో ఇసుక అక్రమ వ్యవహారం గందరగోళ పరిస్థితికి దారితీస్తోంది. ఇదే సందర్భంలో రేషన్ పంపిణీ వ్యవస్థపై పాలకులకు పట్టు తప్పింది. దీంతో రేషన్ మాఫియా కునుకు లేకుండా చేస్తోంది. నల్లమడ వాగు పరిస్థితి పై అనాదిగా ఆందోళన జరుగుతూనే ఉంది. నల్లమడ వాగు విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. జిల్లాలో వివిధ పంటల రైతులు గిట్టుబాటు ధర కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది.పొగాకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం విస్తీర్ణంలో సాగవుతున్న నల్ల బర్లీ పొగాకును పొగాకు బోర్డు ద్వారా కొనుగోలు చేయాలన్న డిమాండ్ ఉంది. సూర్యలంక సముద్ర తీర అభివృద్ధిపై ప్రధాన దృష్టి పెట్టిన పాలకులు కీలకమైన సమస్యల పరిష్కారంలో ఎందుకు స్పందించలేకపోతున్నారని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దానికోసం వినియోగించే మెటీరియల్ కూడా ఇతర ప్రాంతాలకు తరలించేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన భరోసా కల్పించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

మోటూరు ఉదయం చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

మోటూరు ఉదయం స్ఫూర్తి తో

మహిళల సమస్యలపై ఉద్యమించాలి : ఐద్వా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మహిళా ఉద్యమనేత మోటూరు ఉదయం స్ఫూర్తితో మహిళల సమస్యలపై ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో మోటూరు ఉదయం 23వ వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ గుంటూరు జిల్లా కమ్మవారి పాలెంలో సంపన్న రైతు కుటుంబంలో జన్మించిన ఉదయం చిన్నతనం నుంచే స్వతంత్ర భావాలు కలిగి వుండేవారని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితమై ఉన్న ఆ కాలంలో స్వాతంత్ర ఉద్యమంలోనూ, ఆ తర్వాత ఆంధ్రరాష్ట్రం లో మహిళా సంఘాన్ని స్థాపించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆనాడు సమాజంలో నెలకొన్న మూఢవిశ్వాసాలకు, సనాతన సాంప్రదాయాలకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా స్త్రీ, పురుష సమానత్వం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. మహిళలకు ఆస్తి హక్కుకోసం పోరాడి సాధించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి మహిళా మెడికల్ రిప్రజంటేటివ్ గా ఉదయం పనిచేశారని గుర్తు చేశారు.ఐద్వా జిల్లా నాయకురాలు బి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మోటూరు ఉదయం స్ఫూర్తితో ఐద్వా ఆధ్వర్యంలో ఒంగోలులో మోటూరు ఉదయం ట్రస్టు ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత న్యాయ సలహా కేంద్రం నడుపుతున్నట్లు తెలిపారు. గర్భిణులకు ప్రతినెలా మూడవ శుక్రవారం బేతూన్ నర్సింగ్ హోంలో మోటూరు ఉదయం మనుమరాలు డాక్టర్ ఉదయిని సహకారంతో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. స్త్రీలపై జరుగుతున్న అకత్యాలపై మహిళలను చైతన్యం చేసేందుకు మోటూరు ఉదయం స్ఫూర్తితో కృషి సాగిస్తామన్నారు. తొలుత మోటూరు ఉదయం చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు బి.పెద్దగోవిందమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు ఎన్.మాలతి, కె.రాజేశ్వరి, కె.రాణి తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి- పిసిపల్లి

రానున్న ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పని చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రిలయన్స్ కంపెనీ ఏర్పాటు చేస్తున్న కంప్రెస్‌డు బయో గ్యాస్ ప్లాంట్‌కు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్ర మానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ కంపెనీ అధినేత అనంత అంబానీ హాజరు కానున్నారు. అందులో భాగంగా శంకుస్థాపనకు సంబంధించిన పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి మంత్రి రవికుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాట్లు ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదట కనిగిరి నియోజకవర్గంలోని పిసిపల్లి మండలం దివాకరపురం ప్రాంతంలో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుచేసున్నట్లు తెలిపారు. పిసిపల్లి మండలంలోని భూములను అభివద్ధిలోకి తీసుకొచ్చేందుకు ఇక్కడ బయోగ్యాస్ ప్లాంట్‌ను ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ వ్యర్థాలతో ఏపీ గ్రీన్ ఎనర్జీ ప్రణాళిక ద్వారా గ్యాస్‌ను ఉత్పత్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. వర్షాభావంతో నిత్యం కరువుతో అల్లాడుతున్న ఈ ప్రాంతంలో గ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం వల్ల భూములను ఉపయోగం లోనికి తెచ్చి, రైతులకు ఆదాయం మరియు కూలీలకు ఉపాధి కల్పించ వచ్చునని తెలిపారు. ఇక్కడ స్థానికంగా ఎకరం భూమికి నాలుగు నుంచి ఐదువేలు మాత్రమే కౌలు ఇస్తున్నారని, రిలయన్స్ వారు ప్రభుత్వ భూములకు రూ.15,000, పట్టా భూములకు రూ.31,000 కౌలు చెల్లిస్తారని తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర ఏర్పాటు చేస్తున్న సిబిసి ప్లాంట్ వల్ల భవిష్యత్తులో పిసిపల్లి మండలం అభివృద్ధి చెందు తుందన్నారు. తద్వారా వలసలను నివారించవచ్చని తెలిపారు. భూములకు విలువ పెరుగుతుందన్నారు.స్థానిక యువ తకు ఉపాధి దొరుకుతుందన్నారు. అనంతరం జేసీ గోపాలకృష్ణ, అధికారులతో శంకుస్థాపన పనులపై సమీక్షించారు. శంకుస్థాపన పనులను మొత్తం 30 టీములను ఏర్పాటు చేసినట్లు జేసీ గోపాలకష్ణ మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కనిగిరి ఆర్‌డిఒ జి.కేశ వర్ధన్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దారు ధర్మతేజ, విఆర్‌ఒ రఫీ అహ్మద్, టిడిపి నాయకులు వేమూరి రామయ్య, వీరపనేని పెద్దన్న, కరణం గంగయ్య,బివి కన్స్ట్రక్షన్స్ అధినేత బండారు వెంకటరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఏర్పాట్లను సమీక్షిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

బాపట్ల జిల్లా ఎస్‌పి తుషార్ దూడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా 904 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు బాపట్ల ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. బందోబస్తు విధులకు వచ్చిన పోలీసులకు సోమవారం బ్రీఫింగ్ నిర్వహించారు. బందోబస్తు విధులను సెక్టార్ల వారీగా విభజించారు. మ్యాప్‌ను చూపుతూ సంబంధిత సెక్టార్లలో పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించాల్సిన విధులు గురించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందిని సెక్టార్ల వారీగా వారికి కేటాయించిన ప్రదేశాలకు పంపారు. ఎస్‌పి స్వయంగా సిఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పేదల సేవ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త గొల్లపాలెం గ్రామానికి వస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 904 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ ఎస్‌పి, ఏడుగురు డిఎస్‌పిలు, 27 మంది సిఐలు, 67 మంది ఎస్‌ఐలు బందోబస్తు నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోప్ పార్టీ, రూఫ్ టాప్, ట్రాఫిక్ విధులు చాల కీలకమన్నారు. ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని తెలిపారు. శాఖ పరంగా కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి టిపి.విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్‌పిలు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, జగదీష్ నాయక్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ నారాయణ, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సిఎం కాన్వాయ్ కోసం ట్రల్ రన్ నిర్వహిస్తున్న ఎస్‌పి తుషార్ దూడి